క్లుప్తంగా

బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు


బాస్కెట్‌బాల్ క్రీడాకారులు

ఏలూరు రూరల్ : పశ్చిమబెంగాల్ రాష్ట్ర కోల్‌కత్తాలో జరిగే 39వ జాతీయ యూత్ బాస్కెట్ బాల్ పోటీల్లో ఈశ్వర్‌తేజ, కిషోర్‌కుమార్, సోమశేఖర్‌లు పాల్గొంటున్నారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.కృష్ణారెడ్డి, గవ్వ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. వీరు ఈ నెల 29 నుంచి డిసెంబర్ 5 వరకు జరిగే ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అసోసియేషన్ కోశాధికారి కె.మురళీకృష్ణ వివరించారు.

ఈవ్ టీజింగ్‌పై అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న పోలీస్ అధికారి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వన్‌టౌన్ సీఐ జి.సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ ఎస్‌కే మదీనా బాషా, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బి.మధు వెంకటరాజు పాల్గొని ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ సంఘటనలపై విద్యార్థులకు వివరించి అటువంటి ఘటనలకు పాల్పడవద్దని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని హెచ్చరించారు. సెట్‌వెల్ సీఈఓ కేఎస్ ప్రభాకరరావు, జిల్లా ఉపాధి కల్పనాధికారి సి.మధుభూషణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐబీ విశ్వనాథ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.గిరిబాబు పాల్గొని కెరీర్ గైడెన్స్‌పై సూచనలు చేశారు.

జగన్ హయాంలోనే కొల్లేరు గ్రామాలకు వెలుగులు

- గుడివాకలంకలో రూ.4.60 కోట్లతో సబ్‌స్టేషన్ ఏర్పాటు
- ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజల హర్షం

ఏలూరు రూరల్ : వైఎస్సార్ సీపీ హయాంలోనే కొల్లేరు గ్రామాలకు విద్యుత్ వెలుగులు వచ్చాయని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు తమ మొర వినిపించుకోలేదని, నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ సమస్యకు పరిష్కారం చూపారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సరిగ్గా ఏడాది క్రితం కొల్లేరు గ్రామం గుడివాకలంకలో రూ.4.60 కోట్లు ఖర్చుచేసి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించారు. దీంతో సుమారు 18 వేల ఇళ్లకు నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోంది.

అంధకారం నుంచి విముక్తి

ఏన్నోఏళ్లు కొల్లేరు గ్రామాల ప్రజలు అంధకారంలో జీవించారు. కోటేశ్వరదుర్గాపురం, మొండికోడు, గుడివాకలంక, కొక్కిరాయిలంక, ప్రత్తికోళ్లలంక, పైడి చింతపాడు, పెదయాగనమిల్లి, కలకుర్రు, కోమటిలంక గ్రామాల ప్రజలు విద్యుత్ సమస్యలతో అవస్థలు పడ్డారు. ఏటా వచ్చే వర్షాలు, వరదలకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగి లంక గ్రామాలు అంధకారంలోకి వెళ్లిపోయేవి. వీటిని పునరుద్ధరించేందుకు రోజులు గడిచిపోయేవి. అప్పటి వరకు ప్రజలు రాత్రి వేళ బిక్కుబిక్కుమంటూ చీకట్లో గడిపేవారు. వేసవి కాలంలో ఏ క్షణాన విద్యుత్ సరఫరా నిలిచిపోతుందో, వస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. విద్యుత్ కోతలతో అల్లాడేవారు. ఈ నేపథ్యంలో ప్రజలు కొల్లేరు గ్రామాలకు ప్రత్యేక సబ్‌స్టేషన్ నిర్మించాలని ఎన్నోసార్లు వేడుకున్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన నాటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎత్తైన స్తంభాలతో చాటపర్రు సబ్‌స్టేషన్ నుంచి గుడివాకలంక సబ్‌స్టేషన్ వరకు వరకు విద్యుత్ లైన్ వేశారు. ఇప్పుడు 24 గంటలూ విద్యుత్ సరఫరా అవుతోంది. గతంలో రోజుకు 5 లేదా 7 గంటల మాత్రమే విద్యుత్ సరఫరా అయ్యేదని ప్రజలు చెబుతున్నారు.


కొల్లేరు రోడ్డు మార్జిన్‌లో పాతిన స్తంభాలు


గుడివాకలంక సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా


గుడివాకలంకలో సబ్‌స్టేషన్

మాజీ ఎమ్మెల్యే కృషితో మేలు



కొల్లేరు గ్రామాల అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కృషి ఎంతో ఉంది. సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని అధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి నిధులు మంజూరు చేయించారు. ఫలితంగా సబ్‌స్టేషన్ పనులు చకచకా పూర్తయ్యాయి. ఇళ్లతో పాటు చేపలు, రొయ్యల చెరువులకు సైతం 24 గంటలూ విద్యుత్ సరఫరా అవుతోంది.

– ముంగర సంజీవ్‌కుమార్, చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర వడ్డికుల సంఘం

సంతోషంగా ఉంది



వైఎస్సార్ సీపీ హయాంలో గుడివాకలంకలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం మరిచిపోలేం. కొల్లేరు ప్రజలకు ఏళ్ల తరబడి విద్యుత్ సమస్యలు ఎదుర్కొన్నారు. గతంలో చీటికిమాటికి విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. చీకట్లో పడిగాపులు పడేవాళ్లం. ఏ అధికారికి ఫోన్ చేసినా ఫలితం ఉండేది కాదు. ఇప్పుడు సబ్‌స్టేషన్ కొల్లేరు గ్రామంలో ఉండడం వల్ల సమస్య వస్తే వేగంగా పరిష్కరించుకుంటున్నాం.

– పల్లెం ప్రసాద్, మాజీ డైరెక్టర్, అటవీ అభివృద్ధి సంస్థ

విద్యుత్ కనెక్షన్ల మంజూరులో అవినీతి


మాట్లాడుతున్న శ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు కొన్నిచోట్ల రైతుల నుంచి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోవడం దారుణమని, విద్యుత్ కనెక్షన్ల మంజూరులో అవినీతిపై సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ల సమస్యపై శుక్రవారం స్థానిక పవరుపేటలోని అన్నే భవనంలో వారు మాట్లాడారు. జిల్లాలో 720 కొత్త వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయకపోవడం వల్ల పంటలకు నీరు అందడం లేదన్నారు. విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు. కొత్త వ్యవసాయ బోర్లకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు.

నేడు బాల అయ్యప్ప క్షేత్రంలో లక్ష బిల్వార్చన

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దొండపాడులోని బాల అయ్యప్ప క్షేత్రంలోని ధన్వంత్రేశ్వర స్వామి సన్నిధిలో మాస శివరాత్రి సందర్భంగా చిత్తూరు గురుస్వామి సారథ్యంలో సాయంత్రం 7 గంటలకు లక్ష బిల్వార్చన నిర్వహించనున్నారు.

అన్నసమారాధనలతో ఐక్యత

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేసే అన్నసమారాధనల ద్వారా మనుషులను దగ్గర చేసి బంధాలను బలపరుస్తుందని వైఎస్సార్ సీపీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ అన్నారు. కార్తీక మాసం సందర్భంగా స్థానిక 40వ డివిజన్లోని అవిముక్తేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన మహా అన్నసమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆలయ అర్చకుడు పవన్ కుమార్ శర్మ జేపీకి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. అన్నసమారాధనలో సుమారు 8 వేల మంది అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ నాయకులు కిలాడి దుర్గారావు, రాష్ట్ర ఎస్సీ నాయకులు మున్నుల జాన్ గుర్నాథ్, మాజీ ఎంపీటీసీ పల్లి శ్రీను, దాలి వెంకటేష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండాల దుర్గారావు, సాసుపల్లి యుగంధర్ ప్రసాద్, ఆకుల రంగారావు, బౌరోతు బాలాజీ, పిన్నింటి మహేష్, సరిది రాజేష్, శేషపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


స్వామివారి ప్రసాదం పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి జయప్రకాష్

విజిలెన్స్ అధికారుల తనిఖీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక హోటల్ పారడైజ్‌లో ఆహార పదార్థాల తయారీలో కృత్రిమ రంగులు కలుపుతున్నారని వచ్చిన సమాచారంతో ఏలూరు జిల్లా రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వి.శ్రీరాంబాబు ఆదేశాల మేరకు శుక్రవారం విజిలెన్స్, లీగల్ మెట్రాలజీ, ఆహార పదార్థాల తనిఖీ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంయుక్తంగా తనిఖీ చేశారు. హోటల్‌లోని ఫ్రిజ్‌లో రాత్రి వండిన పదార్థాలు గుర్తించడంతో పాటు ఆహార పదార్థాల నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. తనిఖీలో విజిలెన్స్ ఎస్సైన సీహెచ్ రంజిత్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి వి.ప్రశాంత్ కుమార్, ఆహార పదార్థాల తనిఖీ అధికారి రామరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్బయ్య పాల్గొన్నారు.


పారడైస్ హోటల్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): కార్తీక మాసం మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా నగరంలోని వివిధ ఆలయాల్లో ఆది దంపతుల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్వామి వార్లకు రుద్రాభిషేకాలు, సాయంత్రం ఆకాశదీప పూజలు చేశారు. సాయంత్రం ప్రదోషకాల అర్చనలు నిర్వహించారు. పవర్‌పేట కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో రాత్రి యల్లంపల్లి మోహనరావు, వెంకట సుజాత, తన్నీడి నారాయణ మూర్తి, సునీతా రాణి దంపతులచే గంగా కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకులు కందుకూరి రామబ్రహ్మానంద శర్మ విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి ఎం రామాంజనేయులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. పత్తేబాద చౌడేశ్వర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పమిడిముక్కల శ్రీనివాసరావు, విజయలక్ష్మి నాగేశ్వరి దంపతులచే స్వామి వారి శాంతి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు కొడమంచిలి లక్ష్మణరావు విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి డి.శంకరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. దొండపాడు శ్రీ నం దత్తనాథ క్షేత్రంలో ఉదయం విశేష అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు ప్రదోషకాల అభిషేకం నిర్వహించి జ్యోతిర్లాంగార్చన నిర్వహించారు. అనంతరం విశేష పుష్పార్చన నిర్వహించి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. క్షేత్రం వ్యవస్థాపక ట్రస్టీ వేణుగోపాల్ లునాని, కార్యదర్శి కాకి బాబు కార్యక్రమాలు పర్యవేక్షించారు.


పవర్‌పేట విశ్వేశ్వర స్వామి శాంతి కళ్యాణం


దొండపాడులో విశ్వేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు


పత్తేబాద చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి శాంతి కళ్యాణం

ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు


కొత్తబస్టాండులో ఎయిడ్స్‌పై ప్రచార కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ శర్మిష్ఠ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఎయిడ్స్‌పై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఎస్ శర్మిష్ఠ తెలిపారు. ఎయిడ్స్, సుఖ వ్యాధులు, టీబీ వ్యాధులపై అవగాహన కల్పించేందు ఏలూరు కొత్త బస్టాండ్‌లో సమాచార, ప్రచార కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ప్రతిఏటా డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేదుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ అధికారి ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 30న సాయంత్రం 3 గంటలకు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగణంలో ట్రాన్స్‌జెండర్లకు, హెచ్ఐవీ బాధిత మహిళలకు, వారి కుటుంబ సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని, అనంతరం కొవ్వొత్తులతో ప్రదర్శన ఉంటుందని చెప్పారు. వీరికి డిసెంబర్ 1న ఉదయం 8.30 గంటలకు జిల్లా అధికారులతో కలిపి సామూహిక అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజీ, జిల్లా సూపర్‌వైజర్ ఎస్ హరినాథరావు, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం


దాత రాజామణికి విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఏఈఓ నటరాజారావు

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఇద్దరు భక్తులు వేర్వేరుగా శుక్రవారం రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. ఏలూరుకు చెందిన కోళి రాజామణి రూ.1,00,000, హైదరాబాద్‌కు చెందిన వకుళాభరణం సిరిపురపు నరసింహ కణ్ణన్ రూ.1,00,000 ఆలయ కార్యాలయంలో జమచేశారు. దాతలకు ఆలయ ఏఈఓ పి.నటరాజారావు విరాళం బాండ్ పత్రాలను అందించి, స్వామివారి ప్రత్యేక దర్శన సౌకర్యాన్ని కల్పించారు.

క్యాన్సర్ అంటువ్యాధి కాదు


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రొమ్ము క్యాన్సర్ సాధారణంగా 40 సంవత్సరాల వయసు దాటిన స్త్రీలలో ఈస్ట్రోజన్ ప్రభావం వల్ల సంభవిస్తుందని, క్యాన్సర్ అంటువ్యాధి కాదని ఆశ్రం మెడికల్ కళాశాల ఆంకాలజీ విభాగం డాక్టర్లు సింధు, శైలజ అన్నారు. స్థానిక సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా కళాశాలలో శుక్రవారం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ అత్యంత సాధారణమైందని, ప్రతి 8 మందిలో ఒకరు దీని బారిన పడుతున్నారని చెప్పారు. రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, క్యాన్సర్ ప్రాబల్యాన్ని ప్రభావితం చేసే వివిధ కారణాలైన అవగాహన రాహిత్యం, భయం, సామాజిక అపోహలు, ఆర్థిక పరిస్థితులు, కుటుంబ నేపథ్యం మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు రొమ్ము క్యాన్సర్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డిసెంబర్ 1 ఎయిడ్స్ డే సందర్భంగా డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు డైరెక్టర్, డీఎంహెచ్‌ఓ కార్యాలయ అధికారి బాలాజీ పాల్గొని ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సి, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మరియా క్రిస్టియ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతిర్మయి, జువాలజీ శాఖాధిపతి ఇందిర, అధ్యాపకులు మాధవి, ప్రతిమ, ప్రసన్న ఇతర ప్రోగ్రాం ఆఫీసర్లు, రెడ్ రిబ్బన్, రెడ్‌క్రాస్ నోడల్ ఆఫీసర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి


సమావేశంలో మాట్లాడుతున్న కట్లయ్య

ఏలూరు (టూటౌన్): హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి రజకులు ఐక్యతతో ముందుకు సాగాలని రాష్ట్ర రజక సంఘ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రజకజన సంఘ అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య సూచించారు. స్థానిక ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రజక సంఘ భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్నిచోట్ల రజకుల చెరువులను శ్మశాన భూమిగా చూపించి రద్దు చేసే ప్రయత్నాన్ని అడ్డుకోవాలన్నారు. ప్రభుత్వం వెనుకకు తీసుకున్న రజక విశ్రాంతి భవనాల నిధులు రూ.2 కోట్లను తిరిగి జిల్లాకు వచ్చేటట్లు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో రజకుల చెరువును శ్మశానం భూమి అనే కారణంతో రద్దు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆ గ్రామ రజకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమిశ్రగూడెం రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కంద్రిక ఏడుకొండలు, ఉపాధ్యక్షుడిగా బిక్కవోలు సత్యనారాయణ, కార్యదర్శిగా కంద్రిగ శీను, జాయింట్ సెక్రటరీగా ఎ.రామకృష్ణ, సలహా సభ్యులుగా అత్తిలి రాము, కట్టింగ సత్యనారాయణలను ఎన్నుకున్నారు.

కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలి


సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను పునరుద్ధరించి, ఆపరేటర్లను నియమించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రామారావు డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ ఏలూరు నగర శాఖ సమావేశం శుక్రవారం స్థానిక సుబ్బమ్మదేవి నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నగర అధ్యక్షుడు కురమా ఆనంద కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ నెంబర్లను వీలైనంత త్వరగా కేటాయించాలని కోరారు. నగర ప్రధాన కార్యదర్శి అబ్బదాసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2023 జూలై నుంచి పీఆర్‌సీ అమలు కావాల్సి ఉండగా, కూటమి ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మ్యానిఫెస్టోలో చేర్చిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐఆర్ ప్రకటించాలన్నారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు కె.పాట్టియ్య, టి.ప్రకాష్, జె.శాంతికుమార్, కె.సూర్యప్రకాష్, కె.కుమార్, సీహెచ్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న డీటీసీ ఖాసిమ్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై అవగాహణ కలిగి ఉండాలని జిల్లా ఉప రవాణా కమిషణర్ షేక్ ఖాసిమ్ కోరారు. శుక్రవారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అయన అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలు చేస్తే వారితో పాటు వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనచోదకులు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	33
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	40
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్ఏసీ స్లీపర్)	22.30	22
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	21.45	4820	27
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	21.15	4822	27
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	30
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	29
ఏలూరు-జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	31
ఏలూరు-బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	33
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	35
ఏలూరు - ఈసీఐఎల్	22.30	4814	27
ఏలూరు - తిరుపతి	16.00	4830	33

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	48	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	24	చిక్కుడు కాయలు	64
వంకాయలు (కాంతులు)	36	చామదుంపలు	44
వంకాయలు (తెలుపు)	44	ములక్కాడలు	07, 10
బెండకాయలు	28	కంద	80
పచ్చిమిర్చి	20-26	బీట్‌రూట్	60
కాకర కాయలు	28-34	కీరా దోస	36
బీరకాయలు	34	ఫ్రెంచ్‌బీన్స్	80
బీరకాయలు (పందిరి)	48	అల్లం	70
క్యాబేజీ	32-36	కొత్తిమీర (కట్ట)	25
క్యారెట్	60	పాలకూర	10
దొండకాయలు	32	చుక్కకూర	10
బంగాళదుంపలు	38	తోటకూర	10
ఉల్లిపాయలు	36-58	గోంగూర	07
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	24-28	బఠాణీ	--
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	68
పొట్లకాయ(1)	20-25	చిలకడదుంప	40